క్లుప్తంగా

వైభవంగా లక్ష తులసీ అర్చన



లక్ష తులసీ అర్చనలో పూజారులు, మహిళలు

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా శుక్రవారం లక్ష తులసీ అర్చనను అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. కార్యక్రమంలో స్థానాచార్యులు, ఆలయ ఈఓ, మహిళలు, పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిపై పోలీస్ కళాజాతా



అవగాహన కల్పిస్తున్న చిలుకూరు ఎస్‌ఐ చల్లా శ్రీనివాస్‌యాదవ్, కళాజాతా బృందం

చిలుకూరు : మండలంలోని బేతవోలు, పోలేనిగూడెం గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల నియమావళిపై పోలీస్ కళాజాతా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ చల్లా శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరిగేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీసులు, కళాజాతా బృందం సభ్యులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

మునగాల : మండలంలోని గణపవరంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు లేని అనాథ విద్యార్థి పగిళ్ల సాయిభార్గవ్‌కు శుక్రవారం కోదాడ నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి పచ్చిపాల రామకృష్ణయాదవ్ స్టడీ మెటీరియల్, నోటు బుక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షేక్ ఖాసీం, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

నడిగూడెం : మండల కేంద్రానికి చెందిన గుంజ యల్లయ్యపై ఇటీవల కుటుంబ తగాదాలతో పలువురు దాడి చేయడంతో తీవ్ర గాయాలతో ఖమ్మంలోని ఓ ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతున్నాడు. దీంతో నడిగూడెంకు చెందిన బీఆర్‌ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు గునుగుంట్ల నాగలక్ష్మి యల్లయ్య కుటుంబ సభ్యులకు రెండు వేల రూపాయలతో పాటు, 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కనుల పండువగా లక్ష్మీనరసింహస్వామి కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

గరిడేపల్లి : మండల కేంద్రంలోని శివాలయంలో గురువారం రాత్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. కల్యాణంలో భాగంగా గణపతి పూజ, పుణ్యావచనం, రక్షాబంధనం, మాంగల్యధారణ, నిరాజనం మంత్రపుష్పాలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారులు కృష్ణశాస్త్రి, సతీష్‌శర్మ, వెంకటేశ్వర శర్మ, గురుస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

26, 27 తేదీల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు

మఠంపల్లి : మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో గల విశ్వబ్రాహ్మణ నిత్యఅన్నదాన సత్రంలో ఈనెల 26, 27 తేదీల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు నిర్వహించనున్నట్లు సత్రం కమిటీ అధ్యక్షుడు ఉద్దోజు సూర్యనారాయణచారి శుక్రవారం తెలిపారు. వేడుకలకు వచ్చే రెండు తెలుగు రాష్ట్రాల భక్తులకు ఉచితంగా భోజనం, వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సత్రం కమిటీ ప్రధాన కార్యదర్శి నెమ్మోజు వీరాచారి, కోశాధికారి క్రోసూరి బ్రహ్మయ్యచారి తదితరులు పాల్గొన్నారు.

చట్టసభల్లో కమ్యూనిస్టులకు ప్రాధాన్యం కల్పించాలి

హుజూర్‌నగర్ : చట్టసభల్లో కమ్యూనిస్టులకు ప్రాధాన్యం కల్పించాలని హుజూర్‌నగర్ సీపీఎం అభ్యర్థి మల్లు లక్ష్మి అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ పట్టణంలో, చింతలపాలెం మండలంలో ఆమె స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చట్ట సభల్లో కమ్యూనిస్టులకు ప్రాధాన్యం లేకపోవటంతో ప్రజా సమస్యలు పట్టించుకునేవారు లేరని అన్నారు. కాంగ్రెస్, టీడీపీ, బీఆర్‌ఎస్ కాలంలో పేదలకు, కార్మికులకు, రైతులకు సరైన న్యాయం జరగలేదని చెప్పారు. ఎన్నికల్లో తనను గెలిపించి అసెంబ్లీకి పంపితే ఈ ప్రాంత ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడతానని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు నాగారపు పాండు, పల్లె వెంకటరెడ్డి, బ్రహ్మం, శీలం శ్రీను, కౌన్సిలర్ త్రివేణి, సైదమ్మ, రజిత, నరసింహారావు, జ్యోతి, సైదులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే అభివృద్ధి



నేరేడుచర్ల : చిల్లేపల్లి వద్ద ప్రచారంలో మాట్లాడుతున్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



హుజూర్‌నగర్ : మాధవరాయినిగూడెం నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారితో ఉత్తమ్

- హుజూర్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్

హుజూర్‌నగర్ : కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే అన్ని విధాలుగా అభివృద్ధి సాధ్యమని హుజూర్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని మాధవరాయునిగూడెం 28వ వార్డు నుంచి పలువురు, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల వినయ్ ఆధ్వర్యంలో గరిడేపల్లి మండలం వెలిదండ సీపీఐ, బీఆర్‌ఎస్‌కు చెందిన 40 కుటుంబాల వారు పట్టణంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను, కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలను గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేసి కాంగ్రెస్ గెలుపునకు సహకరించాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గెల్లి రవి, దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, యరగాని నాగన్న, అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, ఈడ్పుగంటి సుబ్బారావు, యువజన కాంగ్రెస్ నాయకులు మహేష్‌గౌడ్, శీలం చిరంజీవి, కందుల వినోద్, మహిళా నాయకులు పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే పథకాల అమలు

నేరేడుచర్ల : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేస్తామని కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలంలోని చిల్లేపల్లి వద్ద నుంచి బుర్గులతండా, సోమారం, పెంచికల్‌దిన్న, కల్లూరు, ముకుందాపురం, ఎల్లారం, దాసారం, మేడారం, బక్కయ్యగూడెం, పత్తేపురం, వైకుంఠాపురం, ఆనలదిన్నె తదితర గ్రామాల్లో ఆయన రోడ్ షో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఉత్తమ్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ అధికారంలోకి రాగానే రైతులకు ఏకాకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500లకు గ్యాస్ సిలిండర్ అందజేస్తామన్నారు. ఎమ్మెల్యే సైదిరెడ్డికి దోచుకోవడం, దాచుకోవడమే పని అని ఆరోపించారు.



హుజూర్‌నగర్ : వెలిదండ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారితో ఎంపీ ఉత్తమ్

పోలీసులను అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. ఇప్పటికే అక్రమ కేసులపై చిట్టా తయారు చేశామని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వడ్డీతో సహా తీర్చుకుంటామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల కొణతం చిన వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి, జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, కౌన్సిలర్లు బచ్చలకూరి ప్రకాశ్, నాగయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మనోజ్, సైదులు, లచ్చయ్య తదితరులు ఉన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ఎజెండా

- హుజూర్‌నగర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి

మేళ్లచెరువు : అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే బీఆర్‌ఎస్ ఎజెండా అని హుజూర్‌నగర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని రేవూరు, వేపలమాధవరం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరిందని పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని, మరోసారి తనను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కేసీఆర్ ఆధ్వర్యంలో మరోసారి బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బసవయ్య, శ్రీనివాసరావు, సత్యనారాయణ, సురేష్, కొండలు, జక్కుల వీరయ్యయాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మేళ్లచెరువు : రేవూరులో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న శానంపూడి సైదిరెడ్డి

బీఆర్‌ఎస్‌తోనే గిరిజనుల జీవితాల్లో వెలుగులు

హుజూర్‌నగర్ : రాష్ట్రంలో తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని హుజూర్‌నగర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గుర్రంపోడు భూ పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఇస్లావత్ బాలాజీనాయక్ రూపొందించిన గిరిజనుల కోసం కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 'సంక్షేమ పథకాలు, గిరిజన అభివృద్ధి ప్రదాత మన శానంపూడి సైదిరెడ్డి'అనే బ్రోచర్‌ను శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి సైదిరెడ్డి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపిన ప్రభుత్వం బీఆర్‌ఎస్ ప్రభుత్వం అని అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీని మరోసారి గెలిపించి గిరిజనులు జీవితాల్లో వెలుగును నింపుకుందామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు ఇరుగు పిచ్చయ్య, కొండానాయక్, గుండా బ్రహ్మారెడ్డి, గిరిజన నాయకులు తులిస్యానాయక్, నాగేశ్వరరావు, నాగునాయక్, రాజునాయక్, తదితరులు కోరారు.

సీపీఎం అభ్యర్థి మట్టిపల్లి సైదులు ప్రచారం

నడిగూడెం : మండల కేంద్రంతో పాటు చాకిరాల, రామాపురం, ఎకలాస్‌ఖాన్‌పేట, తెల్లబల్లి గ్రామాల్లో శుక్రవారం సీపీఎం కోదాడ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి మట్టిపల్లి సైదులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను గెలిపిస్తే ప్రజల సమస్యల పరిష్కారానికి, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బుర్రి శ్రీరాములు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, బెల్లంకొండ సత్యనారాయణ, కొరట్ల శ్రీనివాస్, లతీఫ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

బహుజన రాజ్యం రావాలంటే బీఎస్పీకి ఓటు వేయాలి

మోతె : మండల పరిధిలోని హుస్సేనాబాద్ గ్రామంలో శుక్రవారం కోదాడ బీఎస్పీ అభ్యర్థి పిల్లుట్ల శ్రీనివాస్ ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. బహుజనుల రాజ్యం రావాలంటే బీఎస్పీకే ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బూరుగడ్డ ఆలయాన్ని సందర్శించిన సవితానందనాథ్ స్వామీజీ



ఆలయంలో పూజలు చేస్తున్న శ్రీసవితానందనాథ్ స్వామీజీ

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీశాల్మలీకంద గోదాదేవి శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయాన్ని కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గాకు చెందిన శ్రీసవితానందనాథ్ స్వామిజీ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామిజీకి ఆలయ విశిష్టత గురించి అర్చకులు వివరించారు. కాగా, ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, ఫల పుష్పార్చన, అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, సేవాకాలం, అలంకరణ, మంగళాశాసనం, తదితర పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ఆలయ పవిత్రోత్సవాలను అర్చకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గండు సైదులు, ధర్మకర్తలు సురభి కుషల్, పూర్ణ, సైదులు, ఈఓ ఎంపి లక్ష్మణరావు, అర్చకులు ముడుంబై హరీష్‌కుమార్ చార్యులు, కిరణ్‌కుమార్‌గౌడ్, ఉపేందర్, రమేష్, భక్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం

కోదాడరూరల్ : కోదాడ పట్టణ పరిధిలోని కొమరబండలో గల తేజ విద్యాలయంలో లీగల్ సర్వీస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గత వారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఆ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు శుక్రవారం కోదాడ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్యాంసుందర్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు ఇలాంటి సాంస్కృతిక పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. తెలుగు మీడియంలో ప్రథమ బహుమతి కృష్ణప్రియ, ద్వితీయ తేజశ్రీ, తృతీయ బహుమతులను ఆశీష్, ఇంగ్లీష్ మీడియంలో సుహనా, అస్మీకా, ఆఫసాహజబీన్‌లు పొందినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రమ తెలిపారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

నడిగూడెం : మండల కేంద్రంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు సాల లింగయ్య, కుంభం సాయిలు, కళ్యాణ్, చెరుకుపల్లి వెంకన్న శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు భోనగిరి ఉపేందర్, మాజీ సర్పంచ్ దున్నా సుధాకర్, దాసరి శ్రీను, బొల్లం శ్రీను, మేకల గంగరాజు, మౌలానా, నక్క సైదులు, కాసాని వెంకటేష్, శేషు తదితరులు పాల్గొన్నారు.

ఒక్కసారి అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

నేరేడుచర్ల : రానున్న ఎన్నికల్లో ఒక్కసారి బిఎస్‌పికి అవకాశం ఇవ్వాలని బీఎస్పీ హుజూర్‌నగర్ అభ్యర్థి రాపోలు నవీన్‌కుమార్ ఓటర్లను కోరారు. శుక్రవారం మండలంలోని కల్లూరు, పెంచికల్‌దిన్న, సోమారం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ ఎన్నికల్లో బహుజనులకు అండగా నిలిచి దొరల పాలనను అంతం చేయాలన్నారు. ఒక్కసారి అవకాశం ఇస్తే నియోజకవర్గంలో అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉపేందర్, నియోజకవర్గ అధ్యక్షుడు జిలకర రామస్వామి, నర్సింహారావు, కృష్ణవేణి, వెంకటేశ్వర్లు, సోషల్ మీడియా కన్వీనర్ వీరాంజనేయులు, పవన్, సురేష్‌బాబు, విజయ్, సతీష్, రమేష్ తదితరులు ఉన్నారు.

మిట్స్ కళాశాలలో ఫ్రెషర్స్ డే



వేడుకల్లో డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

చిలుకూరు : మండలంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలోని పాలిటెక్నిక్ విద్యార్థులు శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. కాగా, వేడుకల్లో విద్యార్థులు చేసిన డ్యాన్స్ ఆకట్టుకుంది. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మధిర ప్రీతిరెడ్డి, వైస్ చైర్మన్ గౌతమ్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి, వివిధ విభాగాల హెచ్‌ఓడీలు తదితరులు పాల్గొన్నారు.

కాంపోజిట్ సిలిండర్లను ఉపయోగించాలి

కోదాడఅర్బన్ : కాంపోజిట్ సిలిండర్లు ప్రమాదరహితమైనవని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ సాయి సుభాల్ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని అంజన్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో వినియోగదారులకు కాంపోజిట్ సిలిండర్ల వాడకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై వినియోగదారులకు కాంపోజిట్ సిలిండర్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందరూ కాంపోజిట్ సిలిండర్లను వాడాలని సూచించారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ ఇండేన్ డివిజన్ ఆఫీస్ సీనియర్ మేనేజర్ కె.కీర్తి, సేల్స్ ఆఫీసర్స్ అంకుర్, దిలీప్, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు అంజి తదితరులు పాల్గొన్నారు.

మాయమాటలు నమ్మి మోసపోవద్దు

- కోదాడ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్



కోదాడ : ప్రజలకు దండం పెడుతూ ఓట్లు అభ్యర్థిస్తున్న బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడ : బీఆర్‌ఎస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దని కోదాడ బీఆర్‌ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం కోదాడలోని పలు వార్డుల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత తమదేనన్నారు. హైటెన్షన్ విద్యుత్ లైన్‌తో అనేక ఏళ్లుగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను తొలగించడానికి తాను లైన్ తీసివేయించానని చెప్పారు. కోదాడలో డివైడర్లు, బటర్‌ఫ్లై లైట్లు ఏర్పాటు చేసింది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని తెలిపారు. పట్టణంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందిందని, ప్రతిఒక్కరూ బీఆర్‌ఎస్‌ను ఆదరించాలని, 30వ తేదీన కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన కోరారు. ఆయన వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీషాలక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ వెంపటి పద్మ, మధు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

ముస్లింల అభివృద్ధికి బీఆర్‌ఎస్ కృషి

కోదాడ : అన్ని రాజకీయ పార్టీలు ముస్లింలను ఓటు బ్యాంక్‌గా వాడుకున్నాయని, బీఆర్‌ఎస్ మాత్రమే ముస్లింల అభివృద్ధికి కృషి చేస్తుందని కోదాడ బీఆర్‌ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం కోదాడ పెద్ద మసీద్ వద్ద నమాజ్ అనంతరం ముస్లింలతో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేస్తే కేంద్రం పెండింగ్‌లో పెట్టిందన్నారు. వచ్చే ఎన్నికల్లో తనను గెలిపించాలని ఆయన కోరారు.

మల్లయ్యయాదవ్ సతీమణి ప్రచారం

నడిగూడెం : తన భర్త బొల్లం మల్లయ్యయాదవ్‌ను రెండోసారి కోదాడ ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతూ శుక్రవారం కోదాడ బీఆర్‌ఎస్ అభ్యర్థి మల్లయ్యయాదవ్ భార్య బొల్లం ఇందిర నడిగూడెంలో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నడిగూడెం మండల అభివృద్ధికి మల్లయ్యయాదవ్ కృషి చేస్తారని ఈ సందర్భంగా ఆమె ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బడేటి చంద్రయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు భోనగిరి ఉపేందర్, మాజీ సర్పంచ్ దున్నా సుధాకర్, దాసరి శ్రీను, ఎండి.జలీల్, బొల్లం శ్రీను, దున్నా రవి, నోసిన రవి తదితరులు పాల్గొన్నారు.



కోదాడ : దర్జీ పని చేస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్న బొల్లం మల్లయ్యయాదవ్



నడిగూడెంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి మల్లయ్యయాదవ్ సతీమణి ఇందిర

కారు గుర్తుకు ఓటు వేయాలి



మునగాల: బరాఖత్‌గూడెంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

మునగాల : మండల కేంద్రంలోని పలు వార్డుల్లో బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి మూడవసారి కేసీఆర్‌ను సీఎం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు చింతకాయల ఉపేందర్, వల్లోజు వసంత్‌కుమార్, పిచ్చయ్య, శ్రీనివాస్, అంజి, మణికంఠ, శ్రీను పాల్గొన్నారు.

బరాఖత్‌గూడెంలో..

బరాఖత్‌గూడెంలో మల్లయ్యయాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ ఆ పార్టీ వర్గాలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఏనుగుల నాగేశ్వరరావు, కొప్పుల వీరమ్మ, గోదాటి వెంకయ్య, బొంతు మోహన్‌రావు, రమేష్‌బాబు, రామనర్సిరెడ్డి, మోహన్‌రెడ్డి, దస్తగిరి, పాషా, మహిళలు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం

నేరేడుచర్ల : బీఆర్‌ఎస్ అభ్యర్థి సైదిరెడ్డిని గెలిపించాలని కోరుతూ మున్సిపాలిటీలోని 5వ వార్డు, మండలంలోని పుల్గంబండతండాలో బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, కౌన్సిలర్లు సరితసైదిరెడ్డి, లలితభరత్, సాయి, బాషా, షహానాజ్‌ఖరీముల్లా, సులోచనశ్రీనివాస్, నాగవేణినారాయణ, సర్పంచ్ సైదమ్మ, నాయకులు పాల్గొన్నారు.

కోదాడలో కారును షెడ్డుకు పంపాలి

- కాంగ్రెస్ అభ్యర్థి పద్మావతి

కోదాడ : ఐదు సంవత్సరాలుగా కోదాడలో అరాచక పాలన కొనసాగిస్తున్న అధికార పార్టీని చిత్తుగా ఓడించాలని, కారును షెడ్డుకు పంపాలని కోదాడ కాంగ్రెస్ అభ్యర్థి నలమాద పద్మావతిరెడ్డి కోరారు. శుక్రవారం కోదాడ పట్టణ పరిధిలోని శ్రీరంగాపురంలో జరిగిన కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌కు చెందిన పలువురు ఆమె సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్య ఉంటున్నానని చెప్పుకుంటున్న నాయకులు వారిని నిత్యం వేధించి, దోచుకున్నారని ఆరోపించారు. ప్రజలు ఎవరి పని వారు చేసుకొనే విధంగా, ఎవరి వ్యాపారాలు వారు చేసుకొనే విధంగా కోదాడలో స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించాలని ఆమె కోరా రు. మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, ఏర్నేని బాబు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

మునగాల : మండలంలోని విజయరాఘవపురంలో మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన పది కుటుంబాల వారు శుక్రవారం కోదాడలోని మాజీ ఎమ్మెల్యే వి.చందర్‌రావు నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు గోదేసి నాగేశ్వరరావు, పస్తం వెంకటేష్, గుండు సతీష్, గుండు శివ, రెబల్లే సైదులు, రేబల్లే శ్రీను, వానరాసి వెంకన్న, పస్తం రాములు పాల్గొన్నారు.



కోదాడ : పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న పద్మావతి, వేనేపల్లి చందర్‌రావు

కాంగ్రెస్‌లోకి బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు

చిలుకూరు : మండలంలోని జెర్రిపోతులగూడెంకు చెందిన బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మాతంగి మురళీ తన కుటుంబసభ్యులతో కలిసి శుక్రవారం కోదాడలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషానాగేంద్రబాబు, సర్పంచ్‌లు చంద్రకళ నాగయ్య, సుజాతశ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్లు, హనుమంతరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపుతోనే నియోజకవర్గం అభివృద్ధి

నడిగూడెం : కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే కోదాడ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నలమాద పద్మావతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు వల్లాపురం, సిరిపురం, నారాయణపురం, కాగితరామచంద్రాపురం, కరివిరాల, చెన్నకేశ్వాపురం, వేణుగోపాలపురం, బృందావనపురం గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడారు. బీఆర్‌ఎస్ పాలనలో అవినీతి తప్ప అభివృద్ధి జరగలేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను, జెడ్పీటీసీ బాణాల కవిత, మాజీ జెడ్పీటీసీ కిన్నెర నాగయ్య, వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు, నాయకులు సుధీర్, శ్రీనివాస్, మల్లేష్ పాల్గొన్నారు.



నడిగూడెం : వల్లాపురంలో మహిళలతో సెల్ఫీ దిగుతున్న కాంగ్రెస్ అభ్యర్థి పద్మావతి



చిలుకూరు : ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న మాతంగి మురళి

పద్మావతి విజయం కోసం ప్రచారం

మునగాల : కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న పద్మావతి విజయాన్ని కాంక్షిస్తూ ఆ పార్టీ వర్గాలు మునగాల మండలంలోని ఆకుపాముల, గణపవరంతో పాటు పలు గ్రామాల్లో శుక్రవారం ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ఓటర్లకు వివరించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎంపీటీసీ అమరబోయిన మట్టయ్య యాదవ్, నాయకులు కేతిరెడ్డి మోహన్‌రెడ్డి, నెమ్మాది శైలు, కేతిరెడ్డి మట్టారెడ్డి, సూరేపల్లి బాలకృష్ణ, పందల వెంకట్రావు, నజీర్, వేల్పుల సైదులు, విలాసకవి రామరాజు, పోలంపల్లి వెంకటేశ్వర్లు, జల్లా వెంకటేశ్వర్లు, జిల్లేపల్లి గోపి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



చిలుకూరు : ఆరు గ్యారంటీ పథకాల కరపత్రాలు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

పథకాల కరపత్రాలు పంపిణీ

చిలుకూరు : మండల వ్యాప్తంగా శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారంటీ పథకాల కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందని ఓటర్లకు హామీ ఇచ్చారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉత్తమ్‌ను గెలిపించాలి

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ నియోజకవర్గంలో భారత కమ్యూనిష్టు పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ కోరారు. శుక్రవారం పట్టణంలో సీపీఐ, కాంగ్రెస్ నాయకులు కలిసి గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వరలక్ష్మి నాగరాజు, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు ఇందిరాల వెంకటేశ్వర్లు, పుల్లమ్మ, వెంకన్న, చందు, నాగేందర్, వినోద్, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం

మఠంపల్లి : కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గెలిపించాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంతో పాటు రామచంద్రాపురంతండా, చౌటపల్లి, భీమ్లాతండా, బోజ్యాతండా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు సాముల జైపాల్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా మంజీనాయక్, సాముల శివారెడ్డి, కిషోర్‌రెడ్డి, అరుణాసైదులు, భీముడు, లింగయ్య యాదవ్, కర్నె వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

కేసీఆర్ కుటుంబ పాలన అంతం కావాలి

హుజూర్‌నగర్ : తెలంగాణలో సీఎం కేసీఆర్ కుటుంబ పాలన అంతం కావాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. మతతత్వ బీజేపీ విధానాలను వ్యతిరేకిస్తూ మిత్రపక్షమైన కాంగ్రెస్ పార్టీ గెలుపునకు సీపీఐ కృషి చేస్తుందని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలను అనుగుణంగా సీపీఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్‌కు అనుకూలంగా ప్రచారం చేసి ఆయన గెలుపులో పాలుపంచుకోవాలని పార్టీ నాయకులు, కార్యకర్తలను ఆయన కోరారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లీశ్వరి, ఉస్తెల నారాయణరెడ్డి, పోకల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

కోదాడరూరల్ : బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ చింత కవితారాధారెడ్డి అన్నారు. శుక్రవారం గుడిబండలో పూజలు నిర్వహించి ఇంటింటి ప్రచారం ప్రారంభించి మాట్లాడారు. స్థానికుడిగా ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న మల్లయ్యయాదవ్‌ను గెలిపించి అసెంబ్లీకి పంపిద్దామని అన్నారు. సలీం, శేషు, అనంతరాంరెడ్డి, బాబు ఉన్నారు.